ప్రజాశక్తి
బుధవారం 12 మార్చి 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

జిల్లాలకు ప్రత్యేక అధికారులు

గుంటూరుకు కన్నబాబు, పల్నాడుకు కరుణ, బాపట్లకు కృతిక శుక్ల

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణ, అమలు బాధ్యతలను సీనియర్ ఐఎఎస్ అధికారులకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ప్రకారం సీనియర్ ఐఎఎస్ అధికారులు కె.కన్నబాబు గుంటూరుకు, వాకాటి కరుణ పల్నాడుకు, కృతిక శుక్లాను బాపట్ల జిల్లాకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా కార్యక్రమాల్ని సమర్ధంగా అమలు చేసేందుకు, పరిపాలనను బలోపేతం చేసేందుకు, వివిధ శాఖల మధ్య సమన్వయంతో సమస్యల సత్వర పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంటోంది. సీనియర్ ఐఎఎస్ అధికారుల్ని జిల్లాలకు ఇన్‌ఛార్జులుగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారులను జోనల్ ఇన్‌ఛార్జులుగా ప్రభుత్వం నియమించింది.

జిల్లా ఇన్‌ఛార్జులుగా నియమించిన అధికారులు ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో పాల్గొని జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులకు సహాయకారిగా ఉండాలి. పక్షం రోజులకోసారి జిల్లా అధికారులతో సమీక్ష సమా వేశాలు నిర్వహించాలి. గ్రామాల్లో పర్యటించాలి. నెలకు కనీసం రెండుసార్లు గ్రామాల్లో రాత్రి బస చేయాలి. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించాలి. తగు చర్యలు చేపట్టాలి. నెలవారీ పురోగతి నివేదికను జోనల్ ఇన్‌ఛార్జి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జోనల్ ఇన్‌ఛార్జులు ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలకు వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించాలి. నెలవారీ సమీక్షలు నిర్వహించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల్లో పాల్గొనాలనీ సూచించారు. ప్రతినెలా 1న పింఛన్ల పంపిణీ, ప్రతి 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర వంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. నెలకోసారి గ్రామాలను సందర్శించి అక్కడ రాత్రి బస చేయాలని, పారిశ్రామి కవేత్తలు, రైతులు, లబ్ధిదారులు, ప్రజాప్రతి నిధులు, పన్ను చెల్లింపుదారులతో చర్చలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ధేచించింది. జిల్లా కలెక్టర్లు, కీలక అధికారులకు పరిపాలనా సంబంధిత శిక్షణ అందించాలని మార్గదర్శకాలు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార స్థితిని సమీక్షించాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో అవాంతరాలను గుర్తించి, జాప్యానికి కారణాలను విశ్లేషించాలని, ముఖ్యమైన ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు, వ్యయాన్ని సమీక్షించాలని జిల్లా పురోగతి, సమస్యలు, సిఫారసులను ముఖ్య కార్యదర్శికి నివేదించాలని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఆశా వర్కర్ ఆత్మహత్యాయత్నం

- విచారణాధికారి ఎదుటే పురుగు మందు తాగిన సామ్రాజ్యం
- మెరుగైన వైద్యం కోసం జిజిహెచ్‌కు తరలింపు
- సిఐటియు నాయకులు పరామర్శ - చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు

అధికార పార్టీ నాయకులు రాజకీయ వేధింపులు తాళలేక పల్నాడు జిల్లా, అమరావతి మండలం, ఉంగుటూరుకు చెందిన ఆశా వర్కర్ రాయపాటి సామ్రాజ్యం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విచారణ సమయంలో, విచారణ అధికారి అయిన పల్నాడు జిల్లా డిఎంహెచ్‌ఒ ఎదుటే పురుగుల మందు తాగారు. దీంతో వెంటనే ఆమెను అత్తలూరు పిహెచ్‌సికి తరలించి ప్రాథమిక వైద్యం అనంతరం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)కు తరలించారు. దీనిపై బాధితురాలి కుటుంబీకుల వివరాల ప్రకారం.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సామ్రాజ్యంపై గ్రామంలోని అధికార టిడిపికి చెందిన సర్పంచ్ భర్త సోమశేఖర్, అతని అనుచరులు తీవ్ర ఒత్తిళ్లు చేస్తున్నారు. గత 8 నెలలుగా అనేక ఒత్తిళ్లను ఎదుర్కొంటూ సామ్రాజ్యం విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సర్పంచ్ భర్త, అతని అనుచరుల ఫిర్యాదుతో పల్నాడు డిఎంహెచ్‌ఒ అత్తలూరు పిహెచ్‌లోసి విచారణకు రావాలని ఆశా వర్కర్‌ను మంగళవారం పిలిపించారు. ఆశా వర్కర్, ఆమె భర్తను వెంటబెట్టుకొని పిహెచ్‌సి వద్దకు వెళ్లారు. అదే సమయంలో సర్పంచ్ భర్త, అతని అనుచరులు దాదాపు వంద మంది పిహెచ్‌సి వద్దకు చేరుకొని ఆమెను విధుల

జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న సామ్రాజ్యం

తొలగించాలని ఒత్తిడి చేశారు. సామ్రాజ్యంను డిఎంహెచ్‌ఒ విచారణ చేసే సమయంలోనే ఆమె వెంట తెచ్చుకున్న పురుగు మందును తానడంతో అక్కడున్న వారు ఆమె ప్రయత్నాన్ని అడ్డుకున్నా అప్పటికే పురుగుమందు నోట్లోకి వెళ్లటంతో హుటాహుటిన స్థానిక పిహెచ్‌సిలో తీసుకెళ్లారు. ప్రాథమిక వైద్యం అందించిన అనంతరం మెరుగైన

▶ 2లో

24, 25 తేదీల్లో బ్యాంకుల సమ్మెను జయప్రదం చేయండి

బ్యాంకుల ఎదుట ఉద్యోగుల నిరసన - ప్రజలూ సహకరించాలని పిలుపు

- 2 లో

ప్రత్తిపాడులో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు

40 రోజుల వేతన బకాయిలివ్వకుంటే బతికేదెట్లా?

వ్య.కా.స నాయకుల ఎదుట వాపోయిన ఉపాధి హామీ కూలీలు
సమస్యల పరిష్కారానికి నేడు విజయవాడలో ధర్నాకు తరలి రావాలని నాయకుల పిలుపు

5 లో

ఇఫ్తార్ : 6.22 (బుధవారం - సాయంత్రం)
సహార్ : 5.01 (గురువారం - ఉదయం)

ఉపాధి హామీ పనులకు దక్కని ఆమోదం

ప్రజాశక్తి - మాచర్ల

పనులకు బడ్జెట్ ఆమోదం లేని కారణంగా ఉపాధి హామీ పనులు పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. మండల పరిధిలో 15 గ్రామ పంచాయితీ గ్రామాలుకుగాను 10 గ్రామాల్లోనే అంతంత మాత్రంగా పనులు జరుగుతున్నాయి. మండలంలో 12,606 జాబ్ కార్డులు ఉండగా తొమ్మిది వేల మంది క్రీయాశీలక

▶ 2లో

పల్నాడు ప్రాంతాల్లో జనాలకు చేతినిండా పనుల్లేక పొట్టపోసుకోవడానికి వలస బాట పడుతున్నారు.. ఈ క్రమంలో పలు ప్రమాదాల బారిన పడి చావును చవి చూస్తున్నారు. అయితే వలసలను నివారించి ఉన్న ఊళ్లోనే కూలీలకు పనులు కల్పించడానికి ప్రవేశపెట్టిన ఉపాధి హామీచట్టం అమలులో లోపాలు కూలీలకు శాపాలుగా మిగులుతున్నాయి.

చింతలతండాలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు

రోజు కూలి రూ.600 ఇవ్వాలి

గ్రామాల్లో వలసల నివారణ అనేది ఉపాధి హామీ చట్టం తేవడం వెనక ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. అయితే ప్రస్తుతం కల్పిస్తున్న పనిదినాలు, అందిస్తున్న వేతనాలు చాలక కూలీలు తమ పిల్ల పాపలతో సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లే దుస్థితి వస్తోంది. ఏడాదికి పని దినాలను 200 రోజులకు పెంచి, కనీస వేతనం రూ.600 చెల్లించాలి. ఉపాధి కూలీలకు ప్రభుత్వమే పనిముట్లుకు కావాల్సిన డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశాలకు రవాణా ఛార్జీలతో పాటు తాగునీటి అలవెన్స్, వేసవి కాలం నిమిత్తం 30 శాతం అలవెన్సును చెల్లించాలి. పని ప్రాంతాల్లో ఉపాధి కూలీల రక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలి.

బండ్ల మహేష్, సిఐటియు పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి.

అంగన్వాడీ టీచర్‌కు అంగన్వాడీల నివాళి

ప్రజాశక్తి - నకరికల్లు

రాజకీయ వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న అంగన్వాడీ టీచర్ దూదేకుల పాతిమా బేగం (35) భౌతికకాయాన్ని మండలంలోని కుంకులగుంట శివారు పాపిశెట్టిపాలెం గ్రామంలో పలువురు అంగన్వాడీలు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు మెటిల్డాదేవి మంగళవారం సందర్శించి నివాళి లర్పించారు. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇదిలా ఉండగా మృతురాలి భర్త సైదావలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

ఆశా వర్కర్ ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి)

వైద్యం కోసం జిజిహెచ్‌కు తరలించి వైద్యం అందిస్తున్నారు. గ్రామంలో నివాసం ఉండని సోమశేఖర్, అతని అనుచరుడు రామచంద్రయ్య వారి ఇంటికి వైద్యసేవలు అందలేదనే తప్పుడు ఫిర్యాదుతో సామ్రాజ్యంను తొలగించాలని ప్రయత్నిస్తున్నారని కుటుంబ సభ్యులు వాపోయారు. వృత్తి పరంగా ఆమెపై ఎలాంటి లోపాలూ లేవన్నారు. కాగా రాజకీయ కారణాలతో ఆశా వర్కర్‌పై వేధింపులు సరికాదని, ఆమెపై ఒత్తిడి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు డిమాండ్ చేశారు.

వేధించిన వారిని శిక్షించాలి : సిఐటియు

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆశా వర్కర్‌కు మెరుగైన వైద్యం అందించి, అందుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని సిఐటియు గుంటూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దండా లక్ష్మీనారాయణ, వై.నేతాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆశా వర్కర్ సామ్రాజ్యంను సిఐటియు నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే చిరుద్యోగుల జీవితాలు బాగుపడతాయని అనుకుంటే జీవితాలే బుగ్గిపాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కారణాలతో అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, యానిమేటర్లు వంటి స్కీమ్ వర్కర్లపై, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులపై అధికార కూటమి నిర్లక్ష్యంగా వేధింపులకు పాల్పడుతోందన్నారు. తక్షణమే వేధింపులు ఆపాలని, వేధింపులకు పాల్పడిన నాయకులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కరించడం చేతకాని టిడిపి ప్రభుత్వం వేధింపులు పాల్పడటం సరికాదని హితవు పలికారు.

విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్న పరీక్షలు

ప్రజాశక్తి - గుంటూరు

పరీక్షా ఫలితాలు తమ భవిష్యత్తును నిర్ణయిస్తాయని భావన వల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, తద్వారా మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో విద్యావేత్తలు, మేధావులు అభిప్రాయపడ్డారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'పరీక్షలు- మార్కులు జీవితమా ?' అంశంపై చర్చ జరిగింది. విద్యావేత్త ఆర్.వి సింగరయ్య మాట్లాడుతూ పోటీ భావన, ఇంట్లో తల్లిదండ్రులు, స్కూల్ టీచర్ అధిక అంచనాలు విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తాయన్నారు. సరైన ప్రణాళిక, సమర్థవంతమైన అధ్యయనం, ఆరోగ్య సంరక్షణ ద్వారా పరీక్షల కాలాన్ని సులభంగా ఎదుర్కోవచ్చని చెప్పారు. జీవితంలో విజయం సాధించడానికి క్రమశిక్షణ, శ్రమ, ఆత్మవిశ్వాసం అవసరమని, మార్కులు తక్కువ వచ్చిన వారు, తరగతి గదిలో మొద్దబ్బాయిగా ముద్ర పడిన వారు జీవితంలో గొప్ప విజయాలు సాధించిన ఉదాహరణలు ఉన్నాయన్నారు.

24, 25 తేదీల్లో బ్యాంకుల సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంకు యూనియన్స్ పిలుపు మేరకు ఈనెల 24, 25 తేదీల్లో దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక నగరంపాలెంలోని ఎస్‌బిఐ కార్యాలయం ఎదుట, జెకెసి కాలేజీ రోడ్డులోని ఇండియన్ బ్యాంక్ జోనల్ ఆఫీసు వద్ద ఇండియన్ బ్యాంక్, కెనరా బ్యాంకు ఉద్యోగులు మంగళవారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఎస్‌బిఐ వద్ద జరిగిన కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పిల్లి కిషోర్, బాబా సయ్యద్ బాషా, మురళీకృష్ణ, సునీత, రంగసాయి, రాంబాబు, సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఖాళీలు భర్తీ చేయాలని, ఐదు రోజుల పనివిధానం అమలు చేయాలని, తాత్కాలిక సబ్‌స్టాఫ్‌ను పర్మినెంట్ చేయాలని, ఇతర పెండింగ్ సమస్యలపై జరిగే సమ్మెలో ప్రతి బ్యాంకు ఉద్యోగి పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా బ్యాంకుల సమ్మెకు సహకరించాలని కోరారు. ఇండియన్ బ్యాంక్ జోనల్ ఆఫీసు వద్ద ఇండియన్ బ్యాంక్ వద్ద నిరసనలో

నగరంపాలెం ఎస్‌బిఐ వద్ద నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు

ఏపీటీబీఈఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోమటి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉన్న దాదాపుగా రెండు లక్షల ఖాళీలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి కోరారు. ఐబోక్ ప్రెసిడెంట్ మూర్తి మాట్లాడుతూ ఎన్‌పిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా విభాగ కన్వీనర్లు సౌమ్య, మంజీరా, హరిత, సౌమ్య దీప్తి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులకు దక్కని ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

కూలీలు ఉన్నారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలే అధికం. వీరిలో రోజుకు 400 మందికి మాత్రమే పనులు కల్పిస్తున్నారు. వ్యవసాయంలో యంత్రాల వినియోగం, పొలాలన్నీ సాగవ్వకపోవడం తదితర కారణాలతో కూలీ పనులు తగ్గాయి. ఈ నేపథ్యంలో కూలీలకు పనులు చూపించి, జీవనోపాధి కల్పించడం ద్వారా ఆర్థిక, సామాజిక, ఆహార భద్రతలను పెంపొందించే ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. కొలతల ప్రకారం పని చేసిన వారికి రోజుకు రూ.300 చొప్పున 2024-25 ఆర్థిక సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. అయితే మండలంలోని కూలీలకు వందరోజుల పనిదినాలు గాను సరాసరి 40 పనిదినాలు, రోజుకు రూ.277 మాత్రమే కూలి దక్కుతోంది. వెనకబడిన పల్నాడు ప్రాంతమైన పల్నాడులో భాగంగా ఉన్న మాచర్ల ప్రాంతంలోనూ వ్యవసాయ పనులు అంతంత మాత్రమే కావడం, ఉపాధి పనులు పెద్దగా కల్పించకపోవడం, అందులోనూ కూలి తక్కువగా ఉండడంతో కూలీల జీవనం అస్తుబిస్తుగా గడుస్తోంది. పనిదినాలు పెంచి, అధిక వేతనాలు చెల్లించాలని కూలీలు కోరుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు చేపట్టి, పనిలేని వారికి పని కల్పించాలని గ్రామీణులు కోరుతున్నారు.

రూ.3.60 కోట్ల ప్రతిపాదనలు

టి.నాగశ్రీనివాస్, ఎంపిఒ, మాచర్ల మండలం.

మండల పరిధిలో ఉపాధి పనులు చేపట్టేందుకు ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3.60 కోట్ల ప్రతిపాదనలతో బడ్జెట్ రూపొందించి నెల క్రితం ఉన్నతాధికారులకు పంపాం. ఎన్నికల కోడ్ కారణంగా ఆమోదం కాలేదు. ఈ వారంలో బడ్జెట్‌కు అమోదం లభిస్తుంది. అన్ని గ్రామాల్లో పనులు చేయిస్తాం. మొదటి ప్రాధాన్యతతో ఫారం పాండ్స్, ఇంకుడు గుంతలు, పండ్లతోటలు, కంపోస్టు ఫిస్టు పనులు, ఆతరువాత ప్రాధాన్యతలో చెరువులు, కుంటలు, కాల్వలు పనులు చేపడతాం. పని ప్రాంతాల్లో కూలీలకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. 25-50 మంది సభ్యులతో నూతన శ్రమశక్తి సంఘాలను ఏర్పాటు చేస్తున్నాం.

వైసిపి హయాంలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు

పార్లమెంట్‌లో నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి హయాంలో పెద్ద ఎత్తున భూకబ్జాలు, ప్రజా వనరుల దుర్వినియోగం జరిగాయని మంగళవారం జరిగిన పార్లమెంటు సమావేశం జీరో అవర్‌లో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. 40 వేల ఎకరాల అసైన్డ్ భూములను అక్రమంగా ఫ్రీహోల్డ్‌గా మార్చారని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.14,831 కోట్ల నష్టం వాటిల్లిందని ఎంపీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని నిజమైన యజమానులకు భూహక్కులు పునరుద్ధరించేందుకు సహకరించాలని కోరారు. గత ప్రభుత్వం కేంద్ర నిధుల దుర్వినియోగంపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలన్నారు. ఏపి ప్రభుత్వం సవరించిన కొత్త ల్యాండ్ రీ సర్వే, టైటిలింగ్ యాక్ట్‌కు కేంద్రం అనుమతి తెలపాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మను సరిహద్దు రాళ్లపై ముద్రించి రూ.700 కోట్లను వృథా చేశారని తెలిపారు. అక్రమంగా కేటాయించిన నిషేధిత భూములతో ఇళ్ల స్థలాల పట్టాల పథకం కింద రూ 3 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయన్నారు. నకిలీ పత్రాలతో విశాఖ, తిరుపతి, చిత్తూరులో రూ.4,939 కోట్ల విలువైన పట్టణ భూములను కబ్జా చేశారన్నారు. ఏపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022లో మార్పులు చేసి అధికారాన్ని వైసిపి విధేయులకు కట్టబెట్టిందని, దీనిపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. పారదర్శకత, న్యాయం కోసం సవరించిన ల్యాండ్ రీసర్వే, టైటిలింగ్ ఫ్రేమ్ వర్క్‌కు కేంద్రం ఆమోదం తెలపాలన్నారు. కఠినమైన కేంద్ర పర్యవేక్షణతో అవినీతి రహిత, సాంకేతిక ఆధారిత రీసర్వేకు తాజాగా నిధుల కేటాయింపు చేయటంతో పాటు, గత ప్రభుత్వం కేంద్ర నిధుల దుర్వినియోగంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపితే జవాబుదారీతనం ఏర్పడుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. సుపరిపాలన, ప్రజల హక్కుల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో జరిగిన అన్యాయాలను సరిదిద్దేందుకు సహకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

పవర్ ప్లాంట్లకు సాగునీరు

- ఎండిపోతున్న పొలాలు
- తాగునీటి సమస్యతో అల్లాడుతున్న ప్రజలు
- నీటి సరఫరాలో అధికారుల తీరుపై విమర్శల వెల్లువ

ప్రజాశక్తి - మేడికొండూరు

ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట చివరి దశలో ఉండడంతో నీటి కొరత ఏర్పడింది. నాగార్జున సాగర్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నీటిని అధికారులు విడుదల చేశారు. ఎండిపోతున్న పొలాలను తడుపుకునేందుకు కాలువ నీరు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎదురుచూసిన రైతులకు నిరాశ ఎదురవుతోంది. నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం పుణ్యమా అంటూ నీరు అందక మరింతగా పంటలు ఎండిపోయే పరిస్థితి మేడికొండూరు మండలంలో పలు గ్రామాల్లో ఏర్పడింది. పంట పొలాలకు అందవలసిన నీటిని పవర్ ప్లాంట్లకు పంపించడంతో నీటిపారుదల శాఖ అధికారులపై టిడిపి జిల్లా నాయకులు పాములపాటి శ్రీనివాసు మండిపడ్డారు. బాధ్యతాయుతంగా వ్యవహరించని అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎండుతున్న పంటలతో రైతులు పలు రకాలుగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, అధికారులు గమనించాలని కోరారు.

నాగార్జునసాగర్ కుడి కాలువ నీటిని రెండు రోజుల క్రితం విడుదల చేశారు. మేడికొండూరు మండలంలోని వంకాయలపాడు మేజర్, గుంటూరు బ్రాంచ్ కెనాల్, నరుకుళ్లపాడు మేజర్, ఎగువ ప్రాంతమైన సత్తెనపల్లి పరిసర ప్రాంత ప్రాంతంలోని విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లకు నీటిని సరఫరా చేస్తూ దిగువ ప్రాంతాలకు నీటి విడుదల ఆపేశారని రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో తాగునీటి అవసరాల నిమిత్తం వీటిని విడుదల చేశామని ఒకపక్క అధికారులు చెబుతున్నారు. మరోపక్క వారే అందుకు భిన్నంగా వ్యవరిస్తున్నారని నీటిపారుదల శాఖ అధికారులు తీరును రైతులు తప్పుబడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించాలని, నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా సరఫరా అయ్యే నీటిని దిగువ ప్రాంతాలైన గుంటూరు బ్రాంచ్ కెనాల్, నలుకుళ్లపాడు మేజర్, వంకాయలపాడు మేజర్ ద్వారా విడుదల చేసి, ఎండిపోతున్న పైర్లకు జీవం పోయాలని, జనం గొంతులు తడపాలని పలు గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

గుంటూరు జిల్లా

బుధవారం 12 మార్చి 2025

క్రీడల ద్వారా మానసిక ఒత్తిడి దూరం

వర్సిటీలో వికాస ఆధ్వర్యంలో ఉద్యోగులకు పోటీలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వికాస ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో 2025 వార్షిక సంవత్సరానికి సంబంధించి ఉద్యోగులకు నిర్వహిస్తున్న క్రీడలను మంగళవారం ఇన్చార్జి విసి ఆచార్య కె. గంగాధరరావు, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, వ్యాయామ విద్య డైరెక్టర్, వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పిపిఎస్ పాల్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఉద్యోగులు ఇటువంటి క్రీడల ద్వారా పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చునని అన్నారు. నిరంతరం విధులతో మానసిక ఒత్తిడికి గురవుతారని ఇటువంటి క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు పని ఒత్తిడి తగ్గుతుందని సూచించారు ఇటువంటి క్రీడలు ఉద్యోగుల పట్ల స్నేహభావం పెంపొందిస్తాయని అన్నారు. క్రీడలు నిరంతరం నిర్వహించాలని వికాస కార్యవర్గానికి సూచించారు. వికాస చేస్తున్న సేవలు

అభినందనీయమని ఈ సందర్భంగా విసి కొనియాడారు. అనంతరం క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంలో వికాస అధ్యక్షకార్యదర్శులు నీలపు ప్రసాద్, జవ్వాజి శ్రీనివాసరావు, కోశాధికారి కె. యేసయ్య, కార్యవర్గ సభ్యులు నాగరాజు,వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, శశిధర్, తదితరులు పోటీల నిర్వహణను పర్యవేక్షించారు.

గంజాయి కేసులో ముద్దాయి అరెస్ట్

ప్రజాశక్తి - తాడేపల్లి

గత ఎనిమిది నెలల నుండి తప్పించుకు తిరుగుతున్న గంజాయి కేసులోని ఓ ముద్దాయిని తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్ రాజు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. తాడేపల్లి పట్టణంలో ప్రకాష్ నగర్ కి చెందిన అక్కల సాయి తేజ పలు గంజాయి కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడు. ఈనెల 7వ తేదీన కృష్ణా కెనాల్ జంక్షన్ వద్ద గంజాయి బ్యాచ్ ఉందన్న సమాచారంతో పోలీసులు మెరుపు దాడి చేశారు. అందులో నలుగురు పట్టుబడ్డారు. సాయి తేజ తప్పించుకు పారిపోయాడు. సోమవారం ప్రకాష్ నగర్ పాత పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉండడానికి తెలుసుకొని సిఐ తమ సిబ్బందితో అదుపులో కి తీసుకున్నారు. నిందితుడ్ని కోర్టుగా పరుస్తామని సిఐ తెలిపారు. తప్పించుకు తిరుగుతున్న గంజాయి కేసులోని ముద్దాయిని అరెస్ట్ చేసినందుకు గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ అభినందించారు. ఎస్పై ఎస్ కే కాజావాలి . కలిసి వివరాలను విలేఖర్లకు తెలియజేశారు.

29,30 తేదీల్లో వర్సిటీలో

ఇంటర్నేషనల్ బిజినెస్‌లో అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 29, 30 తేదీల్లో గ్లోబల్ ట్రెండ్స్ ఇన్ సప్లై చైన్ అండ్ లాజిస్టిక్ మేనేజ్మెంట్ అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి ఆచార్య ఆర్ .శివరాం ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం సదస్సు బ్రోచర్ ను ఇన్చార్జి విసి ఆచార్య కే. గంగాధరరావు ఆవిష్కరించారు. సదస్సుకు ముఖ్య ప్రసంగీకులుగా అమెరికాలోని వాల్డన్ విశ్వవిద్యాలయంలో సీనియర్ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ కొర్రపాటి రఘు హాజరుకానున్నారని పేర్కొన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సు లో అంతర్జాతీయ మార్కెట్లో నూతనంగా వచ్చిన సప్లై లాజిస్టిక్ అంశాలపై చర్చించనున్నట్లు వివరించారు. ఈ సదస్సుకు కోశాధికారిగా డాక్టర్ ఎన్. ప్రసన్నకుమార్ వ్యవహరిస్తారని తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కే రత్నశీలమని, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, కామర్స్ విభాగం అతిధి అధ్యాపకులు డాక్టర్ సుధీర్ కుమార్, వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పిపిఎస్ పాల్ కుమార్, ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్ విభాగం సీనియర్ ఆచార్యులు ప్రొఫెసర్ వి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బిఐ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) ఆంధ్రప్రదేశ్ రీజియన్ ఆధ్వర్యంలో మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రీజియన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ విశాల్ జైశ్వాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ఆర్బిఐ విశిష్టతలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. అలాగే విభాగాధిపతి ఆచార్య ఆర్. శివరాం ప్రసాద్ భారతదేశ ఆర్థిక వ్యవస్థ చాలా బలమైనదని దాని విశిష్టతను వివరించారు. అనంతరం క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆచార్య వి. చంద్రశేఖర్, ఏ. కనకదుర్గ, ఎన్. ప్రసన్నకుమార్, పాల్గొన్నారు.

వరల్డ్ కమ్యూనిటీ సర్వీస్‌సెంటర్‌తో ఎంఒయు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ యోగ డిపార్ట్మెంట్, వ్యాయామ కళాశాల నందు యోగ కోర్సు ల నిర్వహణ నిమిత్తము, వరల్డ్ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్ తో ఎం ఓ యు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంలో ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే గంగాధర రావు ఇన్చార్జి రెక్టార్ ఆచార్య కే. రత్న షీలా మణి ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ సైన్సెస్ ప్రిన్సిపల్ ఆచార్య పి పి ఎస్ పాల్ కుమార్, యోగా కోఆర్డినేటర్ సూర్యనారాయణ , డబ్ల్యు సి ఎస్ సి నుండి డైరెక్టరేట్ అకాడమిక్ డైరెక్టర్ కె. పెరుమాళ్, డబ్ల్యు సి ఎస్ సి ఆంధ్ర ప్రదేశ్ కోఆర్డినేటర్ ప్రసాద్, డబ్ల్యు సి ఎస్ సి యోగా కోఆర్డినేటర్ ఎ. రాధికా, జె . రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న యువకునికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - తెనాలి : ముందు వెళ్తున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనక వెళ్తున్న బైక్ గుద్దకొని వాహన చోదకడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన 30ఏళ్ళ యువకుడు కందుల రాజేష్ వత్తి రీత్యా పాలిష్ పని చేస్తుంటాడు. రోజువారి పనిలో భాగంగా నందులపేటలోని పని ప్రాంతానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గంగానమ్మపేట మెయిన్ రోడ్ లోని ఆలపాటి రాజా వారధి వద్ద ముందు వెళ్తున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో ద్విచక్ర వాహనం లారీని ఢీకొంది. లారీ వెనుక ఉన్న ఒగ్గికి రాజేష్ తల బలంగా తగలటంతో అతని నుదిటిపై తీవ్ర గాయమైంది. తీవ్రంగా గాయపడిన రాజేష్ ని స్థానికులు తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అక్కడి నుంచి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు బాధిత కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కాగా లారీ డ్రైవరు పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

గాయపడిన కందుల రాజేష్

వ్యాధులపై కెఎల్‌యు విద్యార్థినుల పరిశోధన

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

నీటి కాలుష్యం వలన ప్రజల్లో ప్రబలుతున్న వ్యాధుల తీవ్రత గురించి కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని బయో టెక్నాలజీ విభాగంలో నాలుగవ సంవత్సరం చదుతున్న శివాని అంగులీడు, లిఖిత అధ్యయనం చేసినట్లు ఆ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జానకి రామయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మాన వులు, జంతువులు, మొక్కలు నీరు లేకుండా జీవించలేవని అన్నారు. అయితే మన రాష్ట్రంలో ప్రబలుతున్న పలు రకాల వ్యాధులకు ప్రధానంగా కలుషిత నీరే కారణమని తమ విద్యార్థులు చేసిన పరిశోధనలలో తెలిసిందని ఆయన వెల్లడించారు. కీలకమైన నీటి కాలుష్య కారకాలలో ఎరు వులు, బ్యాక్టీరియా, పరాన్నజీవులు, మల వ్యర్థాలు, రేడియో ధార్మిక పదార్థాలు, పరిశ్రమల వ్యర్థాలు, ఔషధ వ్యర్థాలు ఉన్నాయన్నారు. విద్యార్థిని శివాని మాట్లాడుతూ బయో టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.ప్రవీణ్ సూచన మేరకు తాము బృందంగా ఏర్పడి నీటి కాలుష్యంపైన పరిశోధనలు చేసినట్లు తెలిపారు. తాగునీటిలో ఉండే శిలీంద్రాలలో ఆస్పర్‌గిల్లస్, క్లాడోస్పోరియం ఆల్టర్నేరియా, పెన్సిలియం అనేవి ప్రధానమైనవని అన్నారు. లిఖిత మాట్లాడుతూ నీటిని శుభ్రపరిచే పద్ధతుల్లో కోగ్యులేషన్, ఫ్లోక్యులేషన్, సెడిమెంటేషన్, అల్ట్రాఫిల్ట్రేషన్, యువి లేదా ఓజోన్ ట్రీట్‌మెంట్, క్లోరినేషన్ ఉన్నాయన్నారు. క్లోరిన్ అత్యంత ఉపయోగించే రూపాలు కాల్షియం హైపోక్లోరైట్, లిక్విడ్ సోడియం హైపోక్లోరైట్ ప్రధానమైనవిగా చెప్పారు. వ్యాధికారక క్రిములను తొలగించడానికి నీటిని కాచి చల్లార్చి తాగాలన్నారు. వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖరరావ డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డాక్టర్ వి.ప్రవీణ్ విద్యార్థులను అభినందించారు.

కృష్ణానదిలో గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి - తాడేపల్లి

కృష్ణా నదిలో ప్రకాశం బ్యారేజ్ దిగువను మూడో పిల్లర్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు కనుగొని పోలీసులకు సమాచారం అందించారు. తాడేపల్లి సిఐ బత్తుల శ్రీనివాసరావు మతదేహాన్ని నదిలో నుంచి తీయించారు. మతుడి వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. వంటిపై ముక్కు పొడి రంగు ప్యాంటు, ఎరుపు టీ షర్టు ఉన్నట్లు చెప్పారు. మృతదేహాన్ని మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్టం కోసం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ప్రకటన

మహారాజ శ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఓ.యస్.నెం.56/2017 ఐ.ఏ.నెం. 670/2023

బిట్వీన్:

గుండవరపు రవికుమార్ ... పిటిషనర్ / వాది

మరియు

గద్దె లక్ష్మమ్మ ... రెస్పాడెంట్/ ప్రతివాది

గద్దె లక్ష్మయ్య తండ్రి హనుమంతు, హిందువు, వ్యవసాయం, వయస్సు 74 సంఎలు తుళ్ళూరు గ్రామం & పోస్టు, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా. గుంటూరు జె.సి.జె కోర్టు.

నోటీసు

పై నెంబరు గల దావాను రెస్టోరర్ చేయించమని ఐ.ఎ 673/2023 నెంబరుల గల (ఆర్డర్ 9 రూల్ 9 ప్రకారం) పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు నీకు నోటీసు నిమిత్తం ది. 20.03.2025 తేదికి వాయిదా వేసియున్నారు. లోగడ నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపినప్పటికిన్నీ నీవు నోటీసు తీసుకొనక కాలయాపన చేయచున్నందున శ్రీ కోర్టు వారు పేపరులో ప్రకటించమని వాయిదా వేసియున్నారు. కావున నీవు వాయిదా రోజున అనగా ది. 20.03.2025 వ తేదిన ఉదయం 10:30 గ?లకు నీవు స్వయంగా గానీ, నీ తరపు న్యాయవాది ద్వారా గానీ కోర్టు నందు హాజరై నీకు ఉన్న అక్షేపణలను తెలియచేయవలసినదిగా మిమ్ములను కోరడమైనది. లేనియెడల శ్రీ కోర్టు వారు నీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందు మూలముగా నీకు తెలియచేయడమైనది.

(శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా: 20.03.2025

వినుకొండ,

తేది: 10.03.2025

యం. చంద్రమోహన్

పిటిషనరు / వాది తరపు న్యాయవాది

వినుకొండ

సెల్ నెం.7386473033

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఓ.యస్ నెం. 19/2024

బిట్వీన్

బ్యాంక్ ఆఫ్ బరోడ రిప్రజెంటెడ్ బై ది మేనేజర్, వినుకొండ బ్రాంచి .....వాది

ఎదిరి

దాట్ల ధనలక్ష్మీ మరి ఒకరు .... ప్రతివాదులు

టు:

1వ ప్రతివాది - దాట్ల ధనలక్ష్మీ, భర్త కోటిరెడ్డి డోర్ నెం.5-4, దాట్లవారిపాలెం గ్రామం, నూజండ్ల మండలం, పల్నాడు జిల్లా

2వ ప్రతివాది - దాట్ల కోటిరెడ్డి, తండ్రి ఏగిరెడ్డి డోర్ నెం.5-74, దాట్లవారిపాలెం గ్రామం, నూజండ్ల మండలం, పల్నాడు జిల్లా

పై నెంబరు దావాలోని వాది అయిన బ్యాంక్ ఆఫ్ బరోడ, వినుకొండ బ్రాంచి నుండి మీరు లోన్ తీసుకొని మీరు బాకి చెల్లించనందున మీపై వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు దావా దాఖలు చేసి మీకు దావా సమను జారి అగుటకు ఎన్ని సార్లు బత్తాలు కట్టినను మీరు దావాసమను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా. పై కోర్టునందు వాయిదా ది.20-03-2025న అయి వున్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, మీ లాయరు ద్వారా గాని ఉ? 10-30 ని లకు పై కోర్టు నందు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపగలరు అట్లు మీరు వాయిదాకు హాజరు కానిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా:- 20-03-2025

ఇట్లు

చాగంటి వీరాంజనేయ చౌదరి వాది తరపు న్యాయవాది, వినుకొండ.

సెల్ నెం.9848021892

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) సత్తెనపల్లి

ఐ.ఏ. 698/2020 ఓ.యస్. 379/2020

బిట్వీన్ :

మల్లె సాంబిరెడ్డి ....వాది

మరియు

రేపూడి గురవమ్మ .... ప్రతివాది

టు

రేపూడి గురవమ్మ భర్త : (లేటు) గంగయ్య, పెద్దకూరపాడు (ఆనంద్‌పేట) పెద్దకూరపాడు పోస్టు, మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు గల దావా నందు వాది ఎన్నిసార్లు కోర్టువారి ద్వారా సమన్లు, మరియు నోటీసులు జారీ చేసినను, ప్రతివాది సదరు దావా సమన్లు, మరియు ఐ.ఏ.నోటీసులు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున, సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్), సత్తెనపల్లి జడ్జి కోర్టు వారు **ఐ.ఏ. 698/2020 ఓ.యస్. 379/2020** నందు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. వాయిదా తేది: 12-03-2025, పై దావాలో మీకు ఎటువంటి ఆక్షేపణలు వున్నయెడల ది.12-03-2025 ఉదయం 10-30 గం.లకు మీరు గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో పై దావాలో మీ పరోక్షమున తీర్మానం జరుగునని తెలియ జేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

వాయిదాతేదీ : 12-03-2025

ఇట్లు

సందెపోగు బాబురావు, కె.విజయబాబు, అడ్వకేట్స్, సత్తెనపల్లి.

దావా సమన్లు

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో ఓ.ఎ.యస్.నెం.279/2021

బిట్వీన్:

దాసరి సౌరయ్య ....వాది

మరియు

ఏటుకూరి శ్రీనివాస రావు వగైరాలు....ప్రతివాదులు.

టు,

5వ ప్రతివాది: బెల్లంకొండ వెంకటేశ్వర్లు, తండ్రి.నారాయణ,నివాస డోర్ నెం.2-11ఎ, పంచాయతీ ఆఫీసు రోడ్డు, సూత్రం రోడ్డు,బాలెమర్రు గ్రామం, క్రోసూరు మండలం, గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలో 5వ ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టువారి ద్వారా సమన్లు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టువారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా మీకు సమన్లు తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది.26-03-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10.30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ,మీ అడ్వకేటు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే దావా మీపరోక్షముగా విచారించి తీర్మానించ బడును.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారము)

వాయిదాతేదీ:26-03-2025

ఎ.ఆర్.శ్రీనివాస మూర్తి, వాది తరపు అడ్వకేట్, కృష్ణనగర్,గుంటూరు,

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో

ఐ.ఏ.నెం. 578/2023 ఇన్ ఓ.యస్.నెం.202/2023

బిట్వీన్:

ముప్పరాజు రామయ్య. ..పిటీషనరు/వాది

మరియు

వేల్పూరి పుల్లారావు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,

R-4/D-4: గాదె సుబ్బారావు , తండ్రి.వెంకట రావు,నివాసం.పొత్తూరు గ్రామం,గుంటూరు (టౌన్ & మం & జిల్లా.)

పై నెంబరు దావాలోని ఐ.ఏ.నెం.578/2023 లో 4వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:18-03-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:18-03-2025

తోకల శ్రీరామకృష్ణ, పిటీషనరు/వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

మాట్లాడుతున్న గ్రామీణాభివృద్ధి శాఖ పీడీ కేతావతు హీరాలాల్ నాయక్

మహిళలు రాణిస్తేనే పేదరిక నిర్మూలన

ప్రజాశక్తి - నాదెండ్ల

ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా మహిళలు పురోగతి సాధించాలని, కుటుంబ నిర్ణయాల్లో మహిళలు భాగస్వాములు కావాలని పల్నాడు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కేతావతు హీరాలాల్ నాయక్ అన్నారు. శుభోదయ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఆరోగ్య ఉప కమిటీలకు, సామాజిక కార్యవర్గ కమిటీలకు మండల కేంద్రమైన నాదెండ్లలో మంగళవారం శిక్షణిచ్చారు. మూడ్రోజులపాలు జరిగే ఈ శిక్షణలో హీరాలాల్ నాయక్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన లక్ష్యాలు నెరవేరాలంటే మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలన్నారు. కుటుంబం తీసుకునే నిర్ణయాల్లో కీలక భూమిక పోషించాలని చెప్పారు. సామాజిక వనరులను మహిళలు సరైన విధంగా సద్వినియోగం చేసుకుంటే ఆర్థిక స్వావలంబన సాధించగలుగుతారని అన్నారు. ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని, ఆత్మగౌరవాన్ని సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో జెండర్ డిపిఎం ఇన్‌ఛార్జి డి.బి. ప్రియదర్శిని, వన్‌స్టాప్ సఖి సెంటర్ లీగల్ అడ్వైజర్ కంభంపాటి వాణిశ్రీ, ఎపిఎం మేకతోటి రమేష్‌బాబు, సిసిలు సాంబశివరావు, హేమలత, సుధ నాగూర్, యానిమేటర్లు పాల్గొన్నారు.

ఐదు మాతాశిశు మరణాలపై సమీక్ష

నివారణకు కృషి చేయాలన్న పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాత, శిశు మరణాల నివారణకు కృషి చేయాలని పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి అన్నారు. మంగళవారం నరసరావుపేటలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మాత, శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిరిగిరిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరెపల్లి ముప్పాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన 2 మాతృ మరణాలు, నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేట అర్బన్ పిహెచ్‌సి, సత్తెనపల్లి, వినుకొండ కో-లొకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వాటిల్లిన 3 శిశు మరణాలపై సమీక్షించారు. ఆయా మరణాలు సంభవించేందుకు కారణాలను సంబంధిత వైద్యాధికారుల, కాన్పులు నిర్వహించిన ప్రైవేటు వైద్యశాల నుండి హాజరైన గైనకాలజిస్ట్, మత్తు వైద్యులు, చిన్నపిల్లల వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మాతా శిశు మరణాలు జరగకుండా చూసకోవాలని, గర్భిణులు పోషకాహారం తీసుకునేలా చూడాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా రక్తం పరీక్ష, గర్భస్థ శిశువు కదలికలు తదితర ఆరోగ్య పరీక్షలతో పాటు అల్ట్రా సోనోగ్రఫీ, టిఫా పరీక్షలు చేయించుకునేలా గర్భిణులను ప్రోత్సహించాలన్నారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పద్మావతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి, డాక్టర్ మంత్రు నాయక్, డాక్టర్ లక్ష్మణరావు, సురేఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పాల్గొన్నారు.

పి4 సర్వేలో వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పి4 సర్వేపై కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి-ముప్పాళ్ల

పి4 సర్వే, ఉపాధి హామీ పనుల పరిశీలన నిమిత్తం మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మంగళవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సర్వేను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించారు. కూలీలతో మాట్లాడుతూ ఎంతకాలంగా పనులు చేస్తున్నారు? కూలి సకాలంలో అందుతుందా? అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ భవానీ శంకర్, ఎంపిడిఒ కాశయ్య, డిటి లక్ష్మీప్రసాద్, ఎపిఒ ఏడుకొండలు, పంచాయతీ సెక్రటరీ శివపార్వతి, విఆర్వో మాబువలి, విఏఓ శైలజ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ఆ భూములనే నమ్ముకున్నాం.. హక్కులు కల్పించండి..

- అంగలూరులో అగ్రహారం భూములపై గ్రామసభలో రైతులు
- బీడు భూములను వందల ఏళ్లుగా సాగులోకి తెచ్చామని వివరణ
- హక్కులేమీ రాబోవన్న ఉత్తరాది మఠం ప్రతినిధులు

ప్రజాశక్తి-ఈపూరు

గ్రామ సభలో సమస్యలను చెబుతున్న రైతులు

మండలంలోని అంగలూరు గ్రామంలో అగ్రహారం భూముల సమస్యను పరిష్కరించడంలో భాగంగా రెవెన్యూ అధికారులు మంగళవారం గ్రామసభ నిర్వహించారు. తహశీల్దార్ ఎ.నళిని మాట్లాడుతూ గ్రామంలో అన్‌సెటిల్డ్ భూమి 1264 ఎకరాలు ఉందని, ఇందులో ప్రభుత్వ భూమి 153.74 ఎకరాలు, సర్వీస్ ఈనాం భూమి 195 ఎకరాలు, ఉత్తరాది మఠమునకు చెందిన భూమి 905 ఎకరాలు ఉందని వివరించారు. భూములపై రైతుల అభిప్రాయాన్ని కోరారు. భూ రీసర్వేలో భాగంగా ఇప్పటికే గ్రామ హద్దులను గుర్తించామని, బ్లాకులుగా విభజించి సర్వే చేస్తామని, అనుభవంలో ఉన్న రైతులు వారి వద్ద ఉన్న పత్రాలను చూపి సర్వేకు సహకరించాలని కోరారు. ఉత్తరాది మఠం ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామంలోని భూములు ఇనాం భూములు కావని ఉత్తరాది మఠం అనే సంస్థకు చెందినవని, ఏళ్ల తరబడి సాగు చేసుకున్నప్పటికీ రైతులు హక్కులు పొందలేరని, చట్ట ప్రకారం ఆ భూముల పూర్తి హక్కులు ఉత్తరాది మఠంకే ఉంటాయని అన్నారు. మాజీ ఎంపీపీ, రైతు బొల్లా వెంకట కోటయ్య మాట్లాడుతూ వందేళ్లకు పైబడి గ్రామంలోని రైతులు బీడు భూములను సాగు భూములుగా మార్చారన్నారు. భూ హక్కులు లేని కారణంగా బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారని, ప్రభుత్వ పథకాలూ అందక నష్టపోతున్నారని తెలిపారు. ఎకరాకు రూ.50 వేలు చొప్పున చెల్లిస్తామని, మానవతా దక్పథంతో సహకరించి శాశ్వత పరిష్కారం చూపాలని విన్నవించారు. ఉత్తరాది మఠం న్యాయవాది రమేష్ మాట్లాడుతూ రైతులు ఓ కమిటీగా ఏర్పడి తమ అభిప్రాయాలను తెలియజేస్తే వాటిని ఉత్తరాది మఠం కమిటీ ముందుంచి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ ఎం.పవన్, ఇన్‌ఛార్జి ఆర్ఐ ఒ.శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ సైదా, వీఆర్వో వెంకటేష్, న్యాయవాదులు ఎన్.రామకోటేశ్వరరావు, పి.సైదారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ

పకడ్బందీగా పదో తరగతి దూర విద్య పరీక్షలు

27 పరీక్షా కేంద్రాల్లో హాజరు కానున్న 1200 మంది : పల్నాడు డిఇఒ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో జరగబోయే 10వ తరగతి దూరవిద్య పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ చెప్పారు. 14 అధ్యయన కేంద్రాల నుండి 1200 మంది విద్యార్థులు 27 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. దీనిపై నరసరావుపేట మండలం లింగంగుంట్ల శంకర భారతిపురం జెడ్‌పి పాఠశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, సిబ్బందికి మంగళవారం అవగాహన కల్పించారు. 27 చీఫ్ సూపరింటెండెంట్, 27 డిపార్టుమెంటు ఆఫీసర్, 28 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను ,57 ఇన్విజిలేటర్‌లను నియమించామని, డివైఇఒలు, ఎంఇఒలు తమ పరిధిలోని పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు పరిశీలించాలని చెప్పారు. రెవిన్యూ, పోలీసు సహకారంతో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని చెప్పారు. పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై యాక్ట్ నెం 25/1997 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ - జిల్లా సార్వత్రిక విద్యా పీఠం సమన్వయకర్త కెఎంఎ హుస్సేన్, నరసరావుపేట, సత్తెనపల్లి డివిజన్‌ల డివైఇఒలు ఎస్.ఎం సుభాని, వి.ఏసుబాబు, కండ్లకుంట జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం బివిఎల్.వరప్రసాద్ పాల్గొన్నారు.

పి4 సర్వేతో ఏ పథకాలనూ తొలగించరు

ప్రజలంతా సహకరించాలి : కమిషనర్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పేదరికాన్ని నిర్మూలించి ప్రతి ఇంటా 'ఆరోగ్యం, ఆదాయం, ఆనందం' ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారని, ఇందులో భాగంగానే ఆర్థిక అసమానతలను తొలగించి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్‌షిప్ (పి-4) సర్వేకు శ్రీకారం చుట్టారని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు అన్నారు. దీనిపై మంగళవారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 8 నుంచి 18వ తేదీ వరకు పురపాలక సంఘ పరిధిలో సర్వే కొనసాగుతుందని చెప్పారు. సర్వే సిబ్బంది ఇళ్లకు వచ్చినప్పుడు వారు అడిగిన వివరాలు చెప్పి సహకరించాలని కోరారు. పథకాలు తొలగిస్తారన్న అపోహలు ఉన్నాయని, ఈ సర్వే వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ ఉండదని కమిషనర్ స్పష్టం చేశారు. పి-4 సర్వే కింద అర్హులైన లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేయనుందని 20 శాతం మందికి ఈ పి-4ను అమలు చేయనుందని చెప్పారు. పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేసి కొంత మేరకు సంపన్నులను చేయడమే ఈ పథకం ముఖ్య లక్ష్యమన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని ర్యాలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లగేజీ కవర్లతో పాటు 19 రకాల వస్తువులపై వర్తక, వాణిజ్య, వ్యాపార, వినియోగదారులకు అవగాహన కల్పించడం కోసం నరసరావుపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పల్నాడు రోడ్డులోని మున్సిపల్ బాయ్స్ హైస్కూల్ నుండి మల్లమ్మ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎం.జస్వంతరావు మాట్లాడుతూ 120 మైక్రాన్లు కంటే తక్కువ మందం కలిగి ప్లాస్టిక్ కవర్లను సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించామన్నారు. నిషేధించిన ప్లాస్టిక్ వస్తువులను విక్రయిస్తున్న హోల్‌సేల్, రిటైల్ వ్యాపారస్తులపై భారీ జరిమానా విధించడంతో పాటు, దుకాణం లైసెన్సను రద్దు చేస్తామని, వారికి జైలు శిక్ష కూడా పడుతుందని అన్నారు. టీ దుకాణాలు, తోపుడు బండ్లు, కిరాణా దుకాణాలు, అల్పాహార శాలల నిర్వాహకులు 2 బుట్టల విధానాన్ని (తడి, పొడి చెత్త) పాటించి వారి వద్ద ఉన్న చెత్తను మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. వస్తువుల కొనుగోలు కోసం వినియోగదారుల ఇంటివద్ద నుండి వచ్చేటప్పుడు గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు, స్టీల్ బాక్స్‌లను తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మునిసిపల్ బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, టీచర్స్, పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

40 రోజుల వేతన బకాయిలివ్వకుంటే బతికేదెట్లా?

వ్యకాస నాయకుల ఎదుట వాపోయిన ఉపాధి హామీ కూలీలు

సమస్యల పరిష్కారానికి నేడు విజయవాడలో ధర్నాకు తరలి రావాలని నాయకుల పిలుపు

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పనిప్రదేవంలో కనీస వసతులు లేవు..40రోజుల వేతన బకాయిలు ఇవ్వకుంటే ఏట్లా బతకాలి అంటూ ఉపాధి కూటీలు వాపోయారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, సిఐటియు నాయకులు ఆదినారాయణ తదితరులు ప్రత్తిపాడు మండలంలోని ప్రత్తిపాడు, నడింపాడులో ని ఉపాధి పని ప్రదేశంలో ఉపాధి కూలీల సమస్యలను పరిశీలించారు. వారు అనేక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. గత 40 రోజులుగా పనిచేస్తున్నామని ఇంతవరకు వేతనాలు ఇవ్వలేదని వాపోయారు. రోజువారి కూలితో బ్రతికే వారం ఎలా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత నాలుగు సంవత్సరాలుగా ఉపాధి హామీ పని చేస్తున్నామని ఇంతవరకు పనిముట్లు అందజేయలేదని తెలిపారు. అలాగే గతంలో ఇచ్చే 30 శాతం సమ్మర్ అలవెన్స్, పలుగు, పారకు డబ్బులు, ఐదు కిలోమీటర్ల దాటి పనిప్రదేవంలో పనికి వస్తే ఇచ్చే ఛార్జీలు, టెంటు పేస్లిప్పులు మెడికల్ కిట్లు ఇవ్వటం లేదని నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికు సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ పెరిగిన ధరలతో సామాన్యుల నుండి మధ్యతరగతి ప్రజలే బ్రతకలేని పరిస్థితి ఉందని, ఈ క్రమంలో రోజువారీ పని చేసే ఉపాధి కూలీలకు 40 రోజుల వేతన బకాయిలు అపడం ఏంటని మండి పడ్డారు. తక్షణమే కూలీల బకాయిలే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పనులకు నిధులు తగ్గించారన్నారు. ఉపాధి హామీలో రకరకాల మార్పులు తీసుకొస్తూ ఉపాధి హామీ కూలీలకు ఈ పని ఎడల ఆసక్తి లేకుండా చేస్తున్నారని తెలిపారు. రెండు పూటలా పని విధానం అని, రెండు పుటల మాస్టర్లు వేయటం, అలాగే ప్రమాదవశాత్తు పనిచేస్తున్న ప్రదేశంలో గాయపడిన లేదా మరణించిన ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా ఉపాధి కూలీలను ఇబ్బందులు పెడుతున్నా రన్నారు. ఈ పరిస్థితులలో ఉపాధి హామీ పనులకు వేసవిలో 30శాతం నిధులు కలిపి ఇవ్వాలని సమ్మర్ అలవెన్స్ కలిపి ఇవ్వాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని, బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, మేట్లకు ఐదు రూపాయల పారితోషికం ఇవ్వాలని అడిగిన వారందరికీ పని కల్పించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్చి 12న బుధవారం విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా జరుగుతుందని తెలిపారు. ఈ ధర్నాలో వ్యవసాయ కూలీలు ఉపాధి కూలీలు పేద ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

మహిళాభ్యున్నతికి టిడిపి ఎనలేని కృషి : ఆలపాటి

ప్రజాశక్తి - మంగళగిరి

మహిళల అభ్యున్నతికి పాటుపడేది టిడిపి పార్టీ అని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మంగళవారం మంగళగిరి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆలపాటి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజేంద్ర, బీసీ నాయకులతో బీసీల సమస్యలపై ముఖాముఖి ఇష్టాగోష్టి చర్చలు జరిపారు. బీసీల సమస్యల పరిష్కారానికి, సంఘ అభివద్ధికి సహాయ సహకారాలు అందించవలసిందిగా బీసీ నేతలు వారిని కోరారు. జనాభాలో సగభాగంగా ఉన్న బీసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివద్ధి సాధ్యమంటూ, బీసీల సమస్యల పరిష్కారానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో నిర్మించబోతున్న మహాత్మ జ్యోతిబా పూలే బీసీ భవనానికి రూ:15 లక్షలు విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి కన్నా మాస్టారు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన్న శంకర్రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్,మాజీ ఇన్కమ్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ ఎస్ పుల్లారావు, రాష్ట్ర నాయకులు బాదుగున్నల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతనం ఆలపాటి మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడి అధికారులకు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ పరిపాలన కాలంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం జరిగిందని అన్నారు. 1995 తర్వాత రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన చంద్రబాబు నాయుడు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా ఎదగడానికి చంద్రబాబు నాయుడు చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై క్రిమినల్ కేసులు కూటమి ప్రభుత్వం పెడుతుందా అని ప్రశ్నించగా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు. ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను విధ్వంసం చేశారని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన 25 వేల కోట్ల రూపాయలను దుర్వినియోగం చేశారని విమర్శించారు. వారందరపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్ సత్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

వెహికిల్‌షెడ్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

వెహికిల్ షెడ్‌ను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య పనుల్లో మెరుగుదల ఉండాలని, ఇప్పటికే ప్రజారోగ్య విభాగం పటిష్టతకు ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కమిషనర్ జిఎంసి వెహికిల్ షెడ్, సంగడిగుంట, కొత్తపేట, రైలుపేటల్లోని పలు ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్యం, అభివద్ధి పనులను పరిశీలించారు. శానిటరీ డివిజన్లకు కేటాయించిన ట్రాక్టర్లు ఇన్‌స్పెక్టర్ల నిర్వహణలోనే ఉంటాయని, చెత్త తరలింపునకు వాహనాలు అందుబాటులో లేవనే సమస్య రాకుండా డివిజన్లకు వాహనాలు అందించామని తెలిపారు.పారిశుధ్య కార్మికులు తప్పనిసరిగా పారిశుధ్య పనుల్లోనే ఉండాలని, డెప్యుటేషన్‌పై, సూపర్వైజర్ పేరుతో ఉండడానికి వీలు లేదని స్పష్టం చేశారు. పర్యటనలో ఏఈలు, టిపిఎస్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న పూజిత

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి - పెదనందిపాడు

గత సంవత్సరం అమెరికాలో మృతి చెందిన పాలపర్రు వాసి పాలపర్రు శ్రీనారసింహ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి ముద్దన సుబ్బారావు కుమారుడు నారాయణరావు, తల్లి హరిత జ్ఞాపకార్థంగా వారి కుమార్తె పూజిత మంగళ వారం సాయంత్రం పాలపర్రులోని శ్రీనారసింహ ప్రభుత్వ హైస్కూల్‌లోని పదో తరగతి విద్యార్థులకు పెన్సిల్, పెన్ను, స్కేలు, రైటింగ్ ప్యాడ్‌ను అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘం ట్రెజరర్ దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సంపాదించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని కోరారు. పూజితకు, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పూజిత తన చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోవడం బాధ కలిగించిందని అన్నారు. సుజన ఫౌండేషన్ కోఆర్డినేటర్ చిమ్మినేని నరేష్ మాట్లాడుతూ బహుమతులు అందుకున్న విద్యార్థులు భవిష్యత్తులో బహుమతులు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరారు. సభకు పాఠశాల పి.డి.ముద్దన సత్యనారాయణ అధ్యక్షత వహించారు. పూజిత తల్లిదండ్రులు చిన్న వయస్సులోనే చనిపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం బాధ్యులు జంపని రామారావు, చిమ్మినేని సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంబాబు, పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపునకు సహకరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులోని శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు ప్రారంభం దృష్ట్యా ప్రత్యామ్నాయ రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఆక్రమణలు తొలగిస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. హిందూ కాలేజి జంక్షన్ నుండి నగరంపాలెం, పట్టాభిపురం మెయిన్‌రోడ్, స్తంభాలగరువు, గుజ్జనగుండ్ల జంక్షన్ వరకు రోడ్, డ్రైన్ ఆక్రమణల తొలగింపు చేపట్టారు. ఆక్రమణలు పునరావతం కాకుండా నిరంతరం పట్టణ ప్రణాళిక అధికారులు పర్యవేక్షణ చేస్తారని కమిషనర్ అన్నారు. శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనులు ప్రారంభం అయితే నగరంపాలెం, పట్టాబిపురం రోడ్డులో వాహనాల రద్దీ పెరుగుతుందని, కావున వాహనాల రాకపోకలకు వీలుగా ఆక్రమణలు తొలగిస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించు కోవాలని కోరారు.

ఆక్రమణలు తొలగిస్తున్న సిబ్బంది

అలెగ్జాండర్ ఫ్లెమింగ్ గురించి వివరిస్తున్న సాల్మన్ రాజు

అలెగ్జాండర్ ఫ్లెమింగ్ వర్ధంతి

ప్రజాశక్తి - కొల్లిపర

పెన్సిలిన్ మందు (ఇంజక్షన్) సృష్టికర్త అలెగ్జాండర్ ఫ్లెమింగ్ వర్ధంతిని కొల్లిపర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. మండల విద్యాశాఖ అధికారి సాల్మన్ రాజు పెన్సిలిన్ మందు ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. వైద్య రంగంలో పెన్సిలిన్ తయారీ విప్లవాత్మక మార్పులు తెచ్చిందనీ, ఈఇంజక్షన్ మానవాళికి ఎంతో ఉపయోగమని వివరించారు అనంతరం విద్యార్థులకు స్వీట్లు బిస్కెట్లు పండ్లు అందజేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మత్యుంజయ రావు సిఆర్పి పి రమేష్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిసి కార్పొరేషన్ రుణాలకు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - తెనాలి

బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందదలచిన బిసి, మైనారిటీ, కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, ఇబిసి, వైశ్య, క్షత్రియ కులాలకు చెందిన వారు ఈ నెల 22 వరకు వార్డు సచివాలయం ద్వారా కానీ, ఆన్‌లైన్ నెట్ సెంటర్ ద్వారా కానీ రిజిస్టర్ చేసుకోవాలని కమిషనర్ బి శేషన్న ఒక ప్రకటనలో తెలిపారు. తాజాగా మీ సేవ కేంద్రం ద్వారా కానీ వార్డు సచివాలయం ద్వారా గానీ పొందిన కుల, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్, తెల్ల రేషన్ కార్డుతో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు పురపాలక సంఘ మెప్మా కార్యాలయం పని వేళల్లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

సింగిల్ యూజ్డ్ పాస్టిక్ ఇచ్చిన వారికి ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి - తెనాలి : రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాలలో భాగంగా సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ సేకరించి ఇచ్చిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్లు కమిషనర్ బి. శేషన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15న మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో, శివాజీ చౌక్ కూడలిలో సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ సేకరణ జరుగు తుందని పేర్కొన్నారు. నిర్దేశించిన కౌంటర్లలో 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన, సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ కిలో అందించిన వారికి టమోటా, సేమియా, కిలో పంచదార, ఆరు గుడ్లు, అరలీటర్ పాలు ప్రోత్సాహక బహుమతిగా అందిస్తున్నట్లు తెలిపారు. రిటైల్ వ్యాపా రులు క్యారీ బ్యాగులు నిలువ చేయడం, క్రయవిక్రయాలు నిషేధమని, కూరగాయలు, పండ్ల వ్యాపారులు, మాల్స్ లోనూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు నిషేధ మని పేర్కొన్నారు. ప్లాస్టిక్ నియంత్రణకు అధికారులు చేపట్టిన కార్యక్రమం లో ప్రజలంతా భాగస్వాములు కావాలని తెలిపారు.

అన్యాయాన్ని ప్రశ్నించేందుకే యువత పోరు

ప్రజాశక్తి - పెదనందిపాడు: యువతకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించ డానికి చేపట్టనున్న యువత పోరు కార్యక్రమానికి తరలి రావాలని వైసిపి మండల కన్వీనర్ షేక్ కాసిం పీరా పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన పెదనందిపాడు వైసిపి కార్యాలయంలో యువత పోరు కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. విద్యార్థుల ఫీజులు చెల్లించక తల్లిదండ్రులను తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు బాసటగా ఫీజులు వెంటనే చెల్లించాలని కోరుతూ బుధవారం గుంటూరులో చేపట్టనున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత పోరు కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్లు కూరేటి భూషయ్య, దివ్వి నాగేశ్వరావు, చెరుకూరి సాంబశివరావు, మాజీ ఉప ఎంపీపీ కమ్మ సాంబ శివరావు, పెదనందిపాడు ఉప సర్పంచ్ డి రాంబాబు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆఫీసరు మధును సన్మానిస్తున్న సిబ్బంది

చిలకలూరిపేట డిపోకు వచ్చిన డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసరు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పల్నడు జిల్లా డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసరుగా బాధ్యతలు స్వీకరించిన ఎం. మధు మంగళవారం మొదటి సారిగా చిలకలూరిపేట డిపో విచ్చేసిన సందర్భంగా ఆయనకు శాలువా, పూల దండలతో స్వాగతం పలికినట్లు చిలకలూరిపేట ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రెటరీ అద్దంకి.వరప్ర సాదా రావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూని యన్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ.బి.కోటేశ్వరావు,డిపో జా యింట్ సెక్రెటరీ ఎం. సుబ్బారావు, డిపో వై స్ ప్రెసిడెంట్ ఏ. థామస్, నక్క. శ్రీను, కే సు బ్బారావు, మంగయ్య, వీరయ్య,ఎస్. ఆనందరావు, గ్యారేజీకార్యదర్శి. శేషయ్య, సుభాని పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌తో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు

కోడ్‌నెస్ట్ కంపెనీలో 'తిరుమల' విద్యార్థినులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బెంగుళూరుకు చెందిన ప్రఖ్యాత కంపెనీ కోడ్ నెస్ట్ తమ కళాశాలలో ఈ నెల 4న నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో తొమ్మిది మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు కంపెనీ ప్రతినిధులు మంగళవారం వెల్లడించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికలలో వివిధ విభాగాలకు చెంది న విద్యార్థులు 65 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. శిక్షణా కాలంలో వార్షిక వేతనం రూ 3.50 లక్షలు చెల్లించ నున్నట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఉద్యోగాలు సాధిం చిన విద్యార్థులను కళాశాల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు, కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రావెల సత్య నారా యణ, కళాశాల డైరెక్టర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.


రమేష్‌ను దుశ్శాలువతో సత్కరించిన పద్మలత

హాస్పిటల్ డైరెక్టర్‌గా పద్మలత

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా గోంగ్రు పద్మలతను నియమించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద కూర పాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్‌కి మండల పార్టీ అధ్యక్షులు అత్తిమల్ల రమేష్‌కి అభినందనలు తెలి పారు. తన మీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ ను ఆమె దశ్శాువతో సన్మానించారు. నియోజకవర్గ తెలుగు యువత మక్కెన సాగర్, పల్నాడు జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి షేక్ ముంతాజ్, నియో జకవర్గ అధికార ప్రతినిధి నాదెండ్ల కల్పన, నియోజకవర్గ మహిళా అధికారప్రతినిధి కావూరు సుజాత అభినందించారు.

పేదల గ్లూకోజ్ కొబ్బరి బొండాలకు భలే గిరాకీ..!

వేసవి తీవ్రత నేపథ్యంలో అధిక రేట్లకు అమ్మకాలు... ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్న సామాన్యులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రకృతి వరప్రసాదంగా.. పేదలకు గ్లూకోస్‌గా భావించే కొబ్బరి బొండాలు పేదలకు అందని ఎత్తులో ఉన్నాయి. దానికి తోడు సొంత తయారు బాటిళ్లతో వ్యాపారస్తులు ఇంకా మండిస్తున్నారు. బొండాం నీళ్లు ఎండల తీవ్రత నుంచి ఉపశమనం ఇవ్వటంతో పాటుగా.. ఈ నీళ్లు రక్త నాళాల్లో చేరి గ్లూకోజుగా మారి శరీరానికి శక్తినిస్తూ ఆరో గ్యాన్ని కాపాతాయి. అందుకనే ఈ బొండం నీళ్లను పేదల గ్లూకోజుగా పిలుస్తారు. ఈసారి పిబ్రవరి నెలాఖరు నుంచే ఎండల తీవ్రత ఎక్కువైంది. మార్చి మొదటి వారంలోనే వడగాల్పులతో కూడిన ఎండలు వీస్తూ 38 డిగ్రీల సెంటీ గ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో జనాలు బెంబే లెత్తి పోతున్నారు. ఎండ నుంచి ఉపశమనం వైపు జనం పరుగులు తీస్తున్నారు. చల్లటి పానీయాలు తాగి సేద తీరేందుకు ఇష్టపడుతున్నారు. వీటిలో ప్రధానంగా కొబ్బరి బొండాల వైపు మొగ్గుచూపుతున్నారు. వేసవిలో ఎండ తీవ్రతకు మనిషిలోని నీటి శాతం చెమట రూపంలో బయటకు వెళ్లడంతో చర్మం పొడిబారి చర్మ సంబంధ వ్యాధులకు దారి తీస్తోంది. ఎన్ని నీళ్లు తగినా దాహం తీరని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో చల్లని పానీయాలు తాగాలని ఉన్నా అవి కొదిసేపు మాత్రం ఉపశమనం కలిగించి మళ్లీ దాహం కలుగజేస్తాయని బొండాం నీళ్లు తాగేందుకు మొగ్గు చూపుతున్నారు. వ్యాపారస్తులు బోండాంలోని 850 ఎం.ఎల్. నీటిని బాటిళ్లలో పట్టి రూ.100 నుంచి రూ.120 వరకు అమ్ముతున్నారు. బోండాం ఒకటి రూ. 60లుగా అమ్ముతున్నారు. ప్రత్యామ్నాయాలైన మజ్జిగ, లస్సీ, నిమ్మకాయ సోడా, సుగంధి సోడా, చెరుకు రసం, పండ్ల రసాలు పేదలు కొనే రేట్లతో అమ్మకాలు చేస్తుండడంతో చాలా మంది వాటిని తాగేందుకు ఇష్టపడుతున్నారు.

దాహం తీర్చే పళ్ల ర సాలు

చల్లటి మజ్జిగ

వ్యాపారులు మాట్లాడుతూ ...

బోండాం కొనుగోలలో పెద్ద, చిన్న కాయలు అనే భేదం లేకుండా సగటున వెయ్యి రెండు నుంచి రెండున్నరన వేల వరకు కొనాల్సి వస్తుందని చెబుతునన్నారు. రవాణా చార్జీలు టోల్ గేట్లు చార్జీలు మరో రెండున్నర వెయ్యి దాకా అవు తున్నాయని, చిన్న బోండాలు అమ్మేవారికి కొద్దీ పాటి మాత్రమే లాభం వస్తుంది. అందుకని రేటు తక్కువకు అమ్మలేక పోతున్నామని అంటున్నారు. ప్రభుత్వం వ్యాపారుల బాధలు గమనించి వడ్డీ లేని రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరుతున్నారు. అన్ని కాలాల్లో ఈ బోండాలు అమ్ముడు అయ్యో విధంగా ఎక్కడికక్కడ స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు.

ఘనంగా శ్రీ బోటిమీద ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో శ్రీ బోటి మీద ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల మంగళవారం ఘనంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై పొంగళ్ళు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్‌లు భక్తులను ఆకర్షించాయి. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పులిహార పంపిణీ చేశారు. యర్రబాలెం, ఈపూరు, గోపువారిపాలెం గ్రామాల ప్రజ లు ఐదుభారీ విద్యుత్ ప్రభలను నిర్మించి వాటిపై సాంస్కృ తిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా వినుకొండ రూరల్ సీఐ కె.ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఎస్సై ఎం. ఉమా మహేశ్వర రావు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ ప్రభలు

రాజకీయ లబ్ధికోసమే వైసిపి ఫీజుపోరు నిరసన

తెలుగు యువత పల్నాడు జిల్లా అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు

సమావేశంలో మాట్లాడుతున్న కుమ్మెత కోటిరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టి ప్రస్తుతం కపట ప్రేమ చూపుతూ రాజకీయ లబ్ధికోసమే ఫీజు పోరు పై నిరసన చేపట్టనున్న వైసిపిని నమ్మే స్థితిలో ప్రజలు లేరని తెలుగు యువత పల్నాడు జిల్లా అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి అన్నారు. నరసరావుపేటలోని టిడిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లా డుతూ వైసిపి సాగించిన అరాచక పాలనకు రాష్ట్రం లోని యువత చరమగీతం పాడి వైసిపికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని, వైసిపి దుష్ట పాలనకు వ్యతి రేకంగా అన్ని వర్గాల ప్రజలు కూటమికి పట్టం కట్టారని అన్నారు. అయితే వైసిపి బుధవారం నిర్వహించే ఫీజు పోరు నిరసన చేపట్టడానికి ఆ పార్టీకి నైతిక హక్కు లేద న్నారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హను మంతరావు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల అరాచక పాలన లో ఫీజు రీయింబర్స్మెంట్ ఆయా విద్యా సంస్థలకు రూ. 4270 కోట్లు అప్పు ఉంటే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రూ.700 కోట్లను విడుదల చేసి విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. 16 వేలకు పైగా డీఎస్సీ పోస్టులను విడుదల చేశామని, ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమాన్ని కొనసాగిస్తోందని అన్నా రు. వైసిపి హయాంలో యువతకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం ఉండగా ధర్నా పిలుపు నిస్తే గృహనిర్బంధాలు చేయడంతో పాటు జైల్లో పెట్టారని విమర్శించారు. 2014-19 టిడిపి హయాంలో 16 లక్షల మందికి విద్యార్థులకు ఫీజు రీయిం బర్స్‌మెంట్ ఇస్తే వైసిపి 9 లక్షల మందికి ఇచ్చిందన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి జాబ్ కేలండర్ కూడా విడుదల చేయకుండా యువతను మోసం చేశా రని విమర్శించారు. సమావేశంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్‌రఫీ, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఉపా ధ్యక్షులు చల్లా రవీంద్ర, జిల్లా కార్య నిర్వాహ కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నాగూర్, నరసరావుపేట నియోజక వర్గ టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు యేనుగంటి భార్గవ సాయి, నరసరావుపేట నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రైతులంతా నమోదు చేసుకోండి : డిడిఎ

ప్రజాశక్తి- చిలకలూరిపేట

స్థానిక మండల పరిధిలోని వేలూరు, కుక్కపల్లి వారి పాలెం గ్రామాలలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తుంది, ఆహార, పోషకాహార భద్రత (ఎఫ్.ఎం.ఎస్.) కార్యక్రమంలో పల్నాడు జిల్లా వనరుల కేంద్రం డిడిఏ ఎమ్. శివకుమారి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు తగు సలహాలు, సూచనలు చేశారని మండల వ్యవశాఖాధికారి టి.శ్రీలత అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. వేసవిలో భూసార పరీక్షలు చేసుకోవాలని, వేసవి దుక్కులు కూడా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట సహాయ వ్యవ సాయకులు పి. మస్తా నమ్మ, ఏఈఓ. శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

ఎస్టీ రిజర్వేషన్లపై ఎమ్మెల్యేలు మాట్లాడకపోవడం బాధాకరం

బి.శ్రీనునాయక్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అసెంబ్లీ సమావేశాల్లో పుట్టపర్తి నియోజక వర్గ శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి వాల్మీకి, బోయల్ని ఎస్టీ జాబితాలో చేర్చాలనే ప్రతి పాదాన్ని తీసుకురావటంపై ఏపీ గిరిజన సంఘా ల ఐక్య వేదిక తరపున తీవ్రంగా ఖండిస్తున్నా మని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్ తెలిపారు. మంగళ వారం పట్టణంలోని ఎన్ఆర్‌టి సెంటర్‌లోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జనాభా, రిజర్వేషన్ పరంగా అత్యధిక శాతం వారే ఎక్కువగా ఉన్నారని, దీని వలన రిజర్వేషన్ పరంగా ఎస్టీలకు తీవ్రమైన అన్యాయం జరుగు తుందన్నారు. సుమారు ఏడుగురు ఎస్టి ఎమ్మెల్యే లు ఉండి ఈ విషయంపై ఖండించక పోవడం, దీనిపైన మాట్లాడక పోవడం బాధాకం"మన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ అంశాన్ని అసెంబ్లీలో ఆమోదింప చేసుకొని, పార్లమెంటుకి పంపించడంతో ఈ తీర్మానాన్ని ఆమోదింప చేయకుండా వెనక్కి పంపించడం జరిగిందన్నారు.

13న విద్యుత్ వినియోగదారుల న్యాయ సదస్సు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

విద్యుత్ వినియోగదారుల న్యాయ సదస్సు ఈ నెల 13వ తారీఖు నిర్వహిస్తున్నట్లు ఎడి అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు టౌన్2 డివిజన్ పరిధిలో వున్న డోకి పర్రు, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, వట్టిచేరుకురు, చిలకలూరిపేట టౌన్1, టౌన్ 2, రూరల్, గణపవరము, ఎడ్లపాడు సెక్షన్‌లకు సంబంధించిన విద్యుత్ సమస్యల తక్షణ పరిష్కారం కోసం చిలకలూరిపేట సుబ్బయ్యతోటలోని 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్ర కార్యాలయంలో ఉదయం 10.30గంటల నుండి మధ్యా హ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సదస్సు నిర్వహించ బడు తుందని పేర్కొన్నారు. పరిష్కారం కాని విద్యుత్ సమస్యలు రాత పూర్వకంగా ఇస్తే సత్వరమే పరిష్కరిస్తామని గుంటూరు టౌన్ 2 ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ వై.ఏడుకొండలు తెలిపారు. విని యోగ దారులు ఈఅవకాశం సద్వినియోగంచేసుకోవాలని పేర్కొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మున్సిపల్ కమిషనర్ వేణుబాబు

మాచర్ల : మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డి వేణుబాబు తెలిపారు. చైర్‌పర్సన్ పోలూరి నరసింహారావు అధ్యక్షతన జరిగే సాధారణ సమా వేశానికి ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి కూడ హాజరు ఆవుతున్నట్లు తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, అధికారులు సకాలం లో హాజరు కావాలని కమీషనర్ కోరారు.

ఉద్యమాలను అణిచివేయాలని చూస్తే ఉవ్వెత్తున ఉద్యమిస్తాం : సిఐటియు

ప్రజాశక్తి- తాడేపల్లి

అధికారంలో ఉన్న పార్టీలు ఉద్యమాలను అణిచి వేయాలని చూస్తే, ఉవ్వెత్తున ఉద్యమిస్తామని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు హెచ్చరించారు. ఆశ కార్యకర్తల ముఖ్య సమావేశం సోమవారం తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో సిఐటియు కార్యాలయం వద్ద రేణుక అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ అధికారంలో ఉంటే ఒకరకంగా, ప్రతిపక్షంలో ఉంటే మరోరకంగా మాట్లాడే పాలక పార్టీలు తీరు మారాలని కోరారు. లేదా ప్రజలే వీళ్ళని మారుస్తారని చెప్పారు. గత ప్రభుత్వంలో అంగన్వాడి, ఆశ, మున్సిపల్ కార్మికులు తమకు కనీస వేతనాలు అమలు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమించిన సంఘటన గుర్తు చేశారు. ఆనాడు అధికారంలో ఉన్న వైసీపీ జీవోలు విడుదల చేసి మరల అధికారంలోకి వస్తే అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్న టిడిపి

సమావేశంలో మాట్లాడుతున్న కొప్పనాతి లక్ష్మి

ఆందోళన చేస్తున్న టెంట్ల దగ్గరకు వెళ్లి తాము అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తామని ఇచ్చిన హామీని నేడు విస్మరించిందని విమర్శించారు. నాటి ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధం ప్రయోగించినా, పోలీస్ కేసులు పెట్టినా ఉద్యమాన్ని తీవ్రతరం చేసిన సంగతి నేడు అధికారంలో ఉన్న టిడిపి గుర్తు తెచ్చుకోవాలని చెప్పారు. మేము అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన టిడిపి ప్రభుత్వం నేడు మాట తప్పి అభాసుపాలు అయిందని ఎద్దేవ చేశారు. ఇటీవల చలో విజయవాడ కార్యక్రమం చేపట్టిన అంగన్వాడి కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా అడుగడుగునా ఇబ్బందులు పెట్టి వేధించిన సంగతి ప్రజలు కార్యకర్తలు గుర్తు పెట్టుకుంటారని చెప్పారు. సమయం వచ్చినప్పుడు తగు రీతిలో స్పందిస్తారని హెచ్చరించారు. వైసిపి, టిడిపి విధానాలు ఒకటేనని, కుర్చీ కోసం కొట్లాడుకోవడం తప్ప మరేమీ కాదని విమర్శించారు. కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కార్మిక వర్గానికి అన్యాయం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఆశ నాయకులు కొప్పనాతి లక్ష్మి మాట్లాడుతూ ఐక్య పోరాటాల ద్వారానే తమ హక్కులు సాధించుకోగలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, సుగుణ, విజయ శ్రీ, కమల, సుజాత, కెన్యా జ్యోతి, కరుణ కుమారి, బేబీ పాల్గొన్నారు.

పెదకాకాని శివాలయంలో బహిరంగ వేలం పాట

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంకు సంబంధించి 2025-2026 2026-2027 ఆర్థిక సంవత్సరములకు సంబంధించి ఇ-టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పాటలు మంగళ వారము కోగంటి సుశీల్‌కుమార్, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి అమరేశ్వర స్వామి వారి దేవస్థానం అమరావతి వారి పర్యవేక్షణలో నిర్వహించి నట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. గత సంవత్సరం పాటలు కంటే అధికంగా ప్రస్తుత సంవత్సరం ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్ తెలిపారు. మొత్తం 26 ఐటములకు గాను 15 ఐటములకు -టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పూర్తి అయినట్లు మిగిలిన 11 ఐటముల్కెన తలనీలాలు ప్రోగుచేసుకొను, కొబ్బరికాయలు, పూజసామాగ్రి విక్రయము, బొమ్మలషాపులు, పాదరక్షలు తదితర ల్కెసెన్సు హక్కులకు ఈనెటల 19 వ తేది బుధవారము ఉదయం నుండి ఆలయ ప్రాంగణములో దేవదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించుట జరుగునని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. సదరు పాటలకు సంబంధించిన ల్కెసెన్సు హక్కుల షెడ్యూల్స్‌ను 16 వ తేదిఆదివారము నుండి 18 వతేది మంగళవారము వరకు కార్యాలయ పనివేళలు షెడ్యూల్స్‌ను కార్యాలయము నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు షరతు నిబంధనలకు లోబడి దాఖలు చేయు ఆవకాశం కలదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిలను నిలబెట్టుకుంది

ప్రజాశక్తి - పెదకాకాని : కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుం టుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళ కార్యదర్శి మల్లి నేని రుక్మిణి అన్నారు. మంగళవారం పెదకాకాని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టినబడ్జెట్‌లో మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఏమి చేయటం లేదని జగన్ విమర్శించటం ఆయనకే చెల్లిందని, జగన్ ప్రభుత్వంలో మహిళలను సెంటు స్థలం అని నమ్మించి మహిళలను అప్పులుపాలు చేశారని అన్నారు. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లలను, పండగ కానుకలు రద్దు చేశారని అన్నారు. కార్యక్రమంలో పెదకాకాని మండలం మహిళ నాయకురాలు కర్నాటి ధనలక్ష్మి, మునవత్ సావిత్రి, బాణావత్ పూర్ణ, లావుడియా తులసి పాల్గొన్నారు.

మొద్దు నిద్రపోతున్న కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - తుళ్లూరు

యువత పోరు ద్వారా మొద్ద నిద్రపోతున్న కూటమి ప్రభుత్వ కళ్ళు తెరిపిస్తామని వైసిపి నాయకులు పేర్కొన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని దొండపాడులో 'యువత పోరు'పోస్టర్ ను మంగళవారం వైసిపి నాయకులు ఆవిష్కరించారు.కూటమి నాయకులు ఎన్నికలకు ముందు అన్ని వర్గాలకు హామీలను గుప్పించి, అధికారంలోకి వచ్చిన తరువాత వారిని నిలువునా మోసం చేస్తోందని మండి పడ్డారు. యువతకు ఉపాధి, నిరుద్యోగ భృతి అంటూ తీయని మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని, నేడు వారి గురించి పట్టించుకునే పాపాన పోవడం లేదని ధ్వజ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

మెత్తారు. ఈ నెల 12న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జరిగే యువత పోరు కార్యక్రమానికి విద్యార్థులు, నిరుద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కొప్పుల ఆంద్రెప్ప, శేషగిరి రావు, మైనేని నాగమల్లేశ్వరస్వామి, చనుమోలు రామారావు, ఆరేపల్లి జోజి,కొయ్యగూర వినోద్,నేలపాటి నాగేంద్రం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి విభ వర్డ్ పవర్ ఛాంపియన్షిప్‌కి కోడూరు యశ్వత ప్రియ

కమ్యూనిటీ హాల్

ప్రజాశక్తి చేబ్రోలు

విభా వర్డ్ పవర్ ఛాంపియన్షిప్‌కు ఎంపికైన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బిఎఫ్ఎస్) విద్యార్థులను అభినందించిన విద్యాశాఖ అధికారి, పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సభ్యులు, తల్లి దండ్రులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బిఎఫ్ఎస్) వేజెండ్ల విద్యార్థులు విభ వర్డ్ పవర్ ఛాంపి యన్షిప్, క్లస్టర్ లెవెల్ తర్వాత బ్లాక్ లెవెల్‌కు రెండవ తరగతి నుండి నూతక్కి వేరోనిక, యశ్విత ప్రియ, మూడవ తరగతి నుండి వేజెండ్ల రాజశేఖర్, నాలుగవ తరగతి నుండి కోడూరు సిద్దార్థ, బక్కా సహకార్య ఐదవ తరగతి నుండి వేజెండ్ల మధుబాబు, శేషం జస్వంత్ ఎంపికైనట్లు ఎంఇఓ సుబ్బారావు తెలిపారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన యశ్వతప్రియ ఈనెల13వ తేదీన జరగనున్న రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు.

పాఠశాలల్లో 3,4,5 తరగతుల విలీనం ఆపాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక రెండవ వార్డు హయ్యర్ పేట గ్రామంలోని కాకి జేసుదాసు మెమోరియల్ ఎలిమెంటరీ పాఠశాలలోని 3,4,5 తరగతులను ఐతానగర్ ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయద్దంటూ స్థానికులు ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు మంగళవారం మండల విద్యాశాఖాధికారి మేకల లక్ష్మీనారాయణ సమక్షం లో పాఠశాల యాజమాన్య కమిటీ, స్థానికులతో సమావేశం నిర్వహించారు. అదే పాఠశాలలోనే తరగతులను కొనసా గించేలా ఎంఈఓ తీర్మానం చేశారు. ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లంలో బోధనలు జరుగు తున్నాయని చెప్పారు. 60 మంది విద్యార్థులున్న పాఠశా లలు మోడల్ స్కూల్స్‌గా పరిణితి చెందుతాయని తద్వారా పాఠశాల అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కాస్ట్స్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ నేషనల్ సెక్రెటరీ అందె శ్యామ్ మాట్లాడుతూ 3 నుంచి 5 చదువుతున్న ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులను ప్రాథమిక పాఠశాలల కు తరలించడాన్ని ఖండించారు. స్థానికుల సూచనల మేర కు ఎంఈఓ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నతో మాట్లాడి సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో పిల్లి తిరపతయ్య, నరసింహరావు, సిహెచ్ నాగార్జున, వంపుగళ్ల సురేష్, గెడ్డం బాబీ, మధిర సాత్విక్, దోనె సుధీర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ లక్ష్మీనారాయణ

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం, న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులు అమలు జరపమని, ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 98వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలు సిఐటియు నాయకులు వేముల దుర్గా రావు, యూనియన్ నాయకులు కొరపాటి స్టీవెన్, కె ఆదినారాయణ ప్రారంభించారు. దీక్షల్లో ఎండి ఇస్మాయిల్, ఎస్ కే భాష, ఆర్ ఇస్రాయెల్, ఎం సుబ్బారావు, కే హగ్గయ్య కూర్చున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలకులకు చిత్తశుద్ధి ఉంటే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఈ ప్రాంతానికి వచ్చిన నారా లోకేష్ ప్రాణంగా గెలిపిస్తే సిమెంట్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. నేడు ఇచ్చిన మర్చిపోయి కార్మికుల పట్ల అనుచితంగా మాట్లాడటానికి ఖండించారు. కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, కే సాంబయ్య, ఎండి రహీం తుల్లా, బి అంకయ్య, ఎస్.కె హరీష్, ఈ సారమ్మ, టి.దుర్గభవాని, డి బేబమ్మ, బి సామ్రాజ్యం, ఎం శివ కుమారి, వి రిబ్కా, యు కాశమ్మ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నులు పరిశీలిస్తున్న వెంకటరావు

కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేస్తాం

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని 17వ వార్డులో అసం పూర్తిగా నిలిచిపోయిన సాకలి ఐలమ్మ రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామని టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటరావు చెప్పారు. సోమవారం కమ్యూ నిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. మంగళగిరి ఎమ్మెల్యే, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడి, పనులు పూర్తి చేయించి, వినియోగంలోకి తెస్తామని చెప్పారు.

జిక్రను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

జిల్లాస్థాయిలోప్రతిభ చాటిన మంగళగిరి విద్యార్థిని

ప్రజాశక్తి మంగళగిరి

54వ భద్రత వారోత్సవాల్లో భాగంగా రెండు రోజుల క్రితం గుంటూరు డిసిఇబి హాల్‌లో జరిగిన డ్రాయింగ్ పోటీలలో మంగళగిరి పట్టణంలో గల కేకే ఎంపిఎల్ హైస్కూల్‌లో 9వ తరగతి విద్యార్థిని షేక్ జిక్ర జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలిచింది. మంగళవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదగా బహుమతిని తీసుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ దర్యావలి తెలిపారు. ఈ సందర్భంగాజిక్రను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

బిఇడి పేపర్ లీకేజ్ కు పాల్పడిన

వివేకానంద కాలేజీ గుర్తింపును తక్షణం రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో బిఈడి మొదటి సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పేపర్ లీకేజీకి పాల్పడిన ఘటనలో అరెస్ట్ అయిన స్వామి వివేకానంద కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కె.సాయి కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నరసరావుపేటలో ఆయన మాట్లాడుతు పలుమార్లు పేపర్లు లికేజీలకు పాల్పడిన కలశాలల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థుల భవిష్యత్తును విచ్ఛినం చేసేందుకు కళాశాల యాజమాన్యం అవినీతికి పాల్పడుతుందని విమర్శించారు. ఎంతో కష్టపడి చదువుకున్న విద్యార్థులు చాలా అవకాశాలను కోల్పోతారన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ప్రభుత్వ పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం, యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. బిఈడి కళాశాలలు మొదలుకొని పరీక్షలు వరకు రాష్ట్రంలో ఉన్న పలు కళాశాలలో పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని దీనిమీద యూనివర్సిటీలు ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ లేకపోవడం లోపాయి కారి ఒప్పందాలతో యూనివర్సిటీ అధికారులు కూడా ఉండటం కారణమన్నారు. మంత్రి నారా లోకేష్ స్పందించి పేపర్ లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి ఘటనల పట్ల జరిమానాలు కాకుండా ఆయా కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని తెలిపారు.

పోసానిపై పోలీస్ కస్టడీ పిటిషన్ దాఖలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సినీ నటుడు, దర్శకుడు రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పోసాని కృష్ణ మురళిని వారం రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ 2వ పట్టణ పోలీసులు నరసరావుపేట మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. సదరు పిటిషన్ పై కౌంటర్ కొరకు బుధవారం న్యాయస్థానం వాయిదా వేసింది. నిందితుడు పోసాని కృష్ణ మురళి సామాజిక మాధ్యమాల వేదికగా రాజకీయ పార్టీల మధ్య శత్రుత్వం పెంచడం, ప్రశాంతతకు భంగం కలిగించే విధంగా దుశ్చర్యకు పాల్పడుతూ అసభ్యకర సందేశాలను పంపాడని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు తగు చర్యలు తీసుకోవాలని గత ఏడాది టిడిపి నాయకుడు కొట్టా కిరణ్ కుమార్ 2వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం మార్చి 3న అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ జైల్ నుండి పిటి వారెంట్ పై పోసానిని నరసరావుపేట న్యాయస్థానంలో హాజరు పరిచగా న్యాయస్థానం పోసానికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో 2వ పట్టణ పోలీసులు ఈనెల 3న పోసాని కేసును సమగ్రంగా విచారించే నిమిత్తం వారం రోజుల పాటు పోలీసు కస్టడికి అప్పగించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. సదరు పిటిషన్ పై ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయస్థానం 8, 9 తేదీలలో పోసానిని నరసరావుపేట 2వ పట్టణ పోలీసులకు పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఆ 2 రోజులు విజయవాడ భవానిపురం పోలీసులు పోసానినీ పిటి వారెంట్ పై తీసుకువెళ్లడంతో నరసరావుపేట 2వ పట్టణ పోలీసులకు పోసానిని పోలీస్ కస్టడీకి తీసుకోవడం సాధ్యపడలేదు. ఈ నేపథ్యంలో ఈ నెల 10న స్థానిక కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. రెండో పట్టణ పోలీసులు ఈ కేసుకు సంబంధించి సమగ్రమైన వివరాలను సేకరించేందుకు వారం రోజుల పాటు పోలీస్ కస్టడీకి అప్పగించాలని ఈనెల 10 న పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని పరిశీలించిన న్యాయస్థానం పోసాని తరపు న్యాయవాదులను కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ నేటికి వాయిదా వేసింది. కాగా పోసానికి బెయిల్ లభిస్తే నరసరావుపేట కోర్టులో పూచికత్తులు సమర్పించే అవకాశం ఉంది.

అమెరికాలో ఇంటర్న్‌షిప్‌కు విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థినులు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థినులను అభినందిస్తున్న లావు రత్తయ్య, తదితరులు

వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఇరువురికి అమెరికాలోని ప్రముఖ అడ్వాన్స్డ్ ఫార్మసీ హాస్పిటల్స్‌లలో ఇంటర్న్ షిప్‌కు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాస బాబు తెలిపారు. మంగళవారం కళాశాలలో ఎంపికైన విద్యార్థులను అభినందిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో ఫార్మా-డి 6వ సంవత్సరం విద్యార్థులు ఎస్.కె. దెహనాజ్, ముషీర విద్యార్థులు అమెరికాలోని ప్రముఖ హాస్పిటల్స్‌లో 4 వారాల అడ్వాన్స్డ్ ఫార్మసీ ప్రాక్టీస్ ఎక్సిపెరిమెంటల్ ట్రైనింగ్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారని తెలియజేశారు. అంతేకాకుండా ఈ ఇద్దరు విద్యార్థులు వచ్చే మార్చి 21 నుంచి 24వరకు టెన్నెస్సెలోని నాష్‌విల్లేలో అమెరికన్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ ఆన్యుల్ కన్వెషన్, ఏప్రిల్ 4వ తేదీ నుంచి ఓహియోలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లేలో జరగనున్న ఫార్మా-డి సింపోసిజమ్ ఫర్ స్కాలర్‌షిప్ అండ్ క్రియేటివిటీ కాన్ఫరెన్స్‌లో రెండు రీసెర్చ్ పేపర్లు ప్రచురించడానికి వీరికి అనుమతి లభించిందని వెల్లడించారు. ఆయా విద్యార్థులను విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు అధ్యాపకులు అభినందించారు.

తైక్వాండోలో కెఎల్‌పి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు భారత్ రక్షా మంచ్ ఫస్ట్ స్టేట్ లెవల్ సెల్ఫ్ డిఫెన్స్ అండ్ కల్చరల్ ప్రోగ్రామ్స్ ఆధ్వర్యంలో గుంటూరులోని ఎసిఎంఇ స్కూల్లో ఈనెల 9న జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో గెలుపొంది ఈనెల 23న జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రెటరీ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన 7వ తరగతి విద్యార్థి సిహెచ్.పూజిత, 6వ తరగతి సిహెచ్.పవన్ కళ్యాణ్‌ను సెక్రెటరీ కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, ఏఓ వెంకట్రావు, ఉపాధ్యాయులు, తదితరులు అభిన ందించారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 14న నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న నాయకులు

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14న రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరులో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిఐటియు నగర కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, ఐఎఫ్‌టియు న్యూ నాయకులు కూరపాటి కోటయ్య, ఏపీఎఫ్‌టియు నాయకులు మేకల రవి మాట్లాడారు. గత ఎన్నికల్లో కూటమి నాయకులు విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం తమను ఎన్నుకోవాలని, పెద్ద ఎత్తున విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం నిలబడతామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీ అమలు కోసం తగిన చర్యలు తీసుకోవట్లేదన్నారు. గత నాలుగేళ్లుగా విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఆందోళన జరుపుతున్నారని, ఇప్పటికే పర్మినెంట్ ఉద్యోగులు 5000 మంది రిటైర్ అయ్యారని, మార్చి నెల నాటికి మరో 1500 మంది రిటైర్ కాబోతున్నారని, ఈఖాళీలను ఎందుకు భర్తీ చేయట్లేదని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ కార్మికులకు 5 నెలల నుండి వేతనాలు చెల్లించకపోవటం దారుణం అన్నారు. 900 మంది కాంట్రాక్ట్ కార్మికుల్ని తొలగించారని, పర్మినెంట్ కార్మికుల్ని విఆర్ఎస్ పేరుతో ఇంటింకి పంపించే ప్రయత్నం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రకటించిన రూ.1100 కోట్లలో రూ.506 కోట్లు ఉద్యోగుల విఆర్ఎస్ ప్రకటించేందుకు కేటాయించడం అంటే నిట్ట నిలువునా విశాఖ ఉక్కును అమ్మేసేందుకు కుట్ర జరుగుతుందని స్పష్టం అవుతుందన్నారు. విశాఖ ఉక్కును నిర్వీర్యం చేసే చర్యలు మానుకొని, సొంత గనులు కేటాయించాలని, ఖాళీలు భర్తీ చేయాలని, తదితర డిమాండ్లతో 14న జరిగే నిరసనలో కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, కార్యదర్శి బి.ముత్యాలరావు, ఎఐటియుసి ఉపాధ్యక్షులు బుజ్జి, నగర కార్యదర్శి ఆర్.అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

16 వరకూ యూత్ పార్లమెంట్ రిజిస్ట్రేషన్ గడువు పొడింపు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజిలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకోవటానికి ఈనెల 16వ తేదీ వరకూ గడువు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల నుండి 18-25 ఏళ్ల మధ్య వయస్సు కలిగినవారు ఈ పోటీల్లో పాల్గొనటానికి అర్హులని, ఆసక్తి ఉన్న వారు "వాట్ డస్ వికసిత్ భారత్ మీన్ టూ యూ' అనే అంశంపై ఒక నిముషం నిడివి కలిగిన వీడియో తయారు చేసి మార్చి 16వ తేది అర్ధరాత్రి 11-59 గంటలలోగా మైభారత్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. వారిని స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయిలో ఎంపిక జరగుతుందని, తర్వాత ఐదు జిల్లాల నుండి ఎంపికైన వాళ్ళకి జిల్లా స్థాయి పోటీలు టిజెపియస్ కాలేజిలో జరుగుతాయని ఎన్ఎస్ఎస్ జిల్లా నిర్వహణాధికారి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్ తెలియజేశారు. వివరాల కోసం డాక్టర్ జె వి సుధీర్ కుమార్ (9849854221), కిరణ్మయి దేవిరెడ్డి (9177753393)ని సంప్రదించాలన్నారు.

జెఎస్‌డబ్ల్యూ ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్‌జెసి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

జిందాల్ గ్రూప్‌నకు చెందిన జె.ఎస్.డబ్ల్యూ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికై, రూ.6.5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగావ కాశాలు పొందారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె. మద్దినేని తెలిపారు. బి.టెక్ చివరి సంవత్సరం చదువుతున్న కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థిని కె.చాందిని, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విద్యార్థి ఎమ్.వివేక్, మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు గుంటి పీటర్‌పాల్, ఎమ్.అజయ్‌శ్రీకృష్ణ, కె.వర్ధన, వై.శ్యామ్‌కుమార్ ఉద్యోగలు సాధించాని తెలిపారు. ఆయా విద్యార్థులకు కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

క్యాంపస్ డ్రైవ్‌లో ఎన్నారై విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి తెనాలి : స్థానిక రత్నా టాకీస్ కూడలిలోని ఎన్ఆర్ఐ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్యాంపస్ డ్రైవ్‌లో ఉద్యోగాలు పొం దారు. సీఈవో ఉమామహేశ్వరరావు వెల్లడించిన వివ రాల ప్రకారం క్యాంపస్ డ్రైవ్ ఫేస్ త్రిలో మంగళవారం ఇన్ఫోసిస్, విప్రో, ఎల్అండ్‌టి, ఎంఆర్ఎఫ్ జిఎంఆర్ , అపోలో వంటి సంస్థలలో కళాశాల చెందిన 84 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారని చెప్పారు. ఎంపికైన విద్యార్థులు వార్షిక వేతనం కనీసం మూడు నుంచి గరి ష్టంగా ఆరు లక్షల వేతనం వరకు పొందుతారని చెప్పారు. ఎన్ఆర్ఐ ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ఆరోగ్య సంరక్షణలో కృత్రిమ మేథస్సుది విశేష పాత్ర

ఎఎన్‌యులో ఫార్మసీ జాతీయ సదస్సులో విసి కంచర్ల గంగాధరరావు, డాక్టర్ సుశీల్ శర్మ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఫార్మసీ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఉందనీ, నేటి కాలంలో ఆరోగ్య సంరక్షణలో కృత్రిక మేధస్సుది విశేష పాత్ర అని ఎ ఎన్ యు ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో రీసెంట్ అడ్వా న్స్మెంట్స్ ఇన్ సాఫ్ట్వేర్ బేస్డ్ అప్రోచెస్ ఇన్ ఫార్మ ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా ప్రారం భమైనది. ఈ సదస్సులో ఆచార్య కంచర్ల గంగా ధరరావు మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా ఆరోగ్య సంరక్షణలో ఎఐ అనేక దశలుగా అభివృద్ధి చెందిందనీ తెలిపారు. ఫార్మసీ ప్రాక్టీస్‌లో ఎఐ అంతర్భాగం అవుతోందని విద్యార్థులు వైద్యశాస్త్రంతో పాటు సాంకేతికమైన ఎఐ విజ్ఞానాన్ని కూడా తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. సదస్సులో ఆల్ఇండియా మెడికల సైన్సెస్ డీన్ డాక్టర్ సుశీల్ శర్మ మాట్లాడుతూ ఫార్మసీ మరియు వైద్యరంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రాముఖ్యాన్ని వివరించారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య కె రత్నషీలామణి, ఫార్మసీ కళాశాల ఆచార్యులు ఏ ప్రమీల రాణి, తదితరులు ప్రసంగించారు. సదస్సు సమన్వయకర్త డాక్టర్ కే.విజయ్ కిషోర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగించారు. సదస్సుకు వివిధ యూనివర్సిటీల నుండీ, కళాశాలల నుండి దాదాపు 500 మంది విద్యార్థులు రిజిస్టర్‌చేసుకున్నారని తెలిపారు.